# పరిచారకులకు, పరిచారకురాండ్రకు, చిన్న సహవాసాల నాయకులకు మరియు వారమంతా వివిధ కార్యక్రమాలు నడిపించే వారికి మార్గదర్శక సూత్రాలు

Download P-T studies freely from www.Paul-Timothy.net

**ప్రార్థన:** దేవా, నీవు అపొస్తలులకిచ్చిన శక్తివంటి శక్తితో మా సహవాసం వివిధ పరిచర్యలను ప్రారంభించడానికి మరియు మేము వారివలెనే సేవచేయడానికి సహాయం చేయి.



విశ్వాసులు ఒకరికొకరు పరిచర్య చేసుకోవడానికి మరియు సమాజంలో ఇతరులకు సహాయం చేయడానికి వారంలో తరచుగా కలుసుకొంటారు. వారు అందరి కొరకు ప్రార్థిస్తారు. శిష్యులను తయారుచేస్తారు మరియు వివిధ పరిచర్యల బాధ్యతను నిర్వర్తిస్తారు. కొన్ని సార్లు పురుషులు లేదా స్త్రీలు సమావేశం కావచ్చు. పెద్ద కుటుంబాలు లేదా రెండు, మూడు కుటుంబాలు కుటుంబారాధనకు సమావేశం కావచ్చు. కొన్నిసార్లు పరిచారకులు లేదా పరిచారకురాండ్లు ఈ సమావేశాలను నడిపిస్తారు మరియు వారమంతటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. అవసరంలో ఉన్న వారిమధ్య పరిచర్యచేసే బృందాలకు పరిచారకులు తరచుగా నాయకత్వం వహిస్తారు.

**1. పరిచారకులను నియమించండి అవసరతలో ఉన్నవారికి సహాయంచేసే పరిచర్యకు వారు నాయకత్వం వహిస్తారు మరియు వారమంతా విశ్వాసులు చేపట్టే వివిధ కార్యక్రమాలలో వారికి సహాయం చేస్తారు.**

- పరిచారకులకు ఉండవలసిన లక్షణాలకొరకు 1 తిమోతి 3 : 8–13 చూడండి.
- అపొస్తలులు చేసినట్టుగా వారితలలమీద చేతులుంచి పరిచారకులుగా నియమించండి వారిని అభిషేకించమని పరిశుద్ధాత్మన్ని కోరండి.
- ఏ విశ్వాసులకు అత్యవసరమైన సహాయం అవసరముందో గమనించండి. మీ సహవాసానికి సంబంధించని వారికి కూడా ఆ సహాయం చేయండి.
- అవసరమైతే డబ్బు, సమయం, వస్తుసామాగ్రి ఇవ్వమని విశ్వాసులను కోరండి వాటివల్ల మీరు ఇతరుల అవసరాలను తీర్చవచ్చు.

అపొస్తలుల కార్యములు 6:1–7 చదవండి. యెరూషలేములోని పరిచారకులు ఏం చేశారో తెలుసుకోండి.

- పరిచారకులను నియమించవలసిన అవసరం ఆ క్రొత్త సహవాసానికి ఎందుకు కలిగింది?
- పరిచారకులుగా నియమించబడి అవసరతలోఉన్న విధవరాండ్రకు పరిచర్యచేయడానికి ఉండవలసిన అర్హతలేమిటి?
- జ్ఞానముతోను, ఆత్మతోను నిండుకొనిన వ్యక్తులను పరిచారకులుగా నియమించడంవల్ల కలిగిన ఫలితమేమి? (7వ వచనములో జవాబు చూడండి.)
- ఫిబే అనే ఒక మహిళ పరిచారకురాలుగా పిలువబడిందనీ సహవాసమంతటికి సేవకురాలిగా పరిచర్యచేసిందని రోమా 16:1 తెలియజేస్తుంది.
- బైబిల్‌లో “పరిచారకులు” అంటే సేవకులు అని అర్థం.

**2. వచ్చేవారంమంతా మీరు మరియు మీతో పనిచేసేవారు ఏం చేయాలని అనుకుంటున్నారో దాని కొరకు ప్రణాళికలు సిద్ధంచేసుకొండి.**

ఆరాధన సమయములో బోధించబడిన అంశానికి సంబంధించిన పనులు వారమంతా చేయడానికి కాపరుల

అధ్యయనాలలో అవకాశం కల్పించబడింది. వీటిని గూర్చి పాఠం 2వ భాగంలో " మీ జతపని వారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి." అని వ్రాయబడిన భాగంలో వివరాలు ఉంటాయి.

ప్రతి అధ్యయనంలో మీరు మరియు మీ సహాయకులు చేయవలసిన పనుల వివరాలు లభిస్తాయి. మీ విశ్వాసులకు తగిన వాటిని ఎన్నుకొండి. మిగిలిన వాటిని వదిలేయండి.

ఆరాధనకు ముందే మీతో పనిచేసే వారితో కలిసి ఈ కార్యక్రమాల ప్రణాళిక తయారు చేసుకొండి అప్పుడు ఆరాధన సమయంలో ఏం చేయాలో ఎలా చేయాలో మీరు అందరికీ వివరించవచ్చు.

మీ ప్రణాళికలన్నీ కాగితంపై వ్రాయండి వాటిని మీ సహవాసంయొక్క కాపరితో చర్చించండి. ఈ ప్రణాళికను కాపరితోనూ, ఇతర నాయకులతోనూ చర్చించండి ఆ తరువాతి సమావేశంలో మీ ప్రణాళికలను ప్రకటించమని కోరండి. ఎవరు ఏ పని ఎప్పుడు ఎక్కడ చేయాలో నిర్ధారించుకొండి. అన్ని వివరాలను కచ్చితంగా నిర్ణయించండి. క్రింది వాటినుండి ఏ కార్యక్రమాలనైనా మీ ప్రణాళికలో ఎన్నుకోవచ్చు.

- గలతీ 6:10లో చెప్పినట్టుగా క్రీస్తు శరీరంలో ఒకరికొకరు పరిచర్య చేసుకోవాలి.
- ఎఫెసి 5:21–6:4లో వ్రాయబడినట్టుగా మన కుటుంబాలకు పరిచర్యచేయాలి.
- అ॥కా॥ 15:40–41లో వ్రాయబడినట్టుగా పౌలువలె ఇతర సంఘాలతో సహవాసాలతో సహకరించాలి.
- మత్తయి 5:13–14; 25:31–46లో యేసు ఆజ్ఞాపించినట్టుగా, స్నేహితులకు, పొరుగువారికి, శత్రువులకు మరియు సమాజానికి పరిచర్యచేయండి.
- మీతో పాటు ఇతరులు కూడా సేవ చేసేలా తయారుచేయండి. తిమోతీ 2:2లో పౌలు తిమోతికి చెప్పినట్టుగా, మీరుకూడా తర్ఫీదునివ్వండి.
- ఇంకా చేయవలసిన ఇతర పనులను కూడా మీ ప్రణాళికలో పొందుపరచండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net

